RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 12 గురువారం సంపుటి : 27 సంచిక : 224



2లో

## అక్రమకేసు పెట్టి ఒక్క ఆధారం కూడా చూపలేకపోయారు

- ఎరిక్షన్ బాబు

# మహిళల సాధికారతే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: మహిళల స్వయం ఉపాధి, సాధికారతే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కే పి నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్సి బిసి కాలనీ లో గల డ్వాక్రా బజార్ లో డిఆర్డిఏ వైయస్సార్ క్రాంతి పదం ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు పెరటి కోళ్ల , టైలరింగ్ యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి చేసుకునేలా ఆలోచించాలని కోరారు. టైలరింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీతో పాటు మరో ఇద్దరికి ఉపాధి అవకాశం కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇంట్లోనే తయారు చేసుకునే ముడి సరుకులను ను తీసుకొని వస్తువులను తయారు చేసుకొని అమ్మడం ద్వారా మీ ఇంటి వద్ద స్వయం ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అధిక శాతం మహిళల ఖాతాల్లోనే నగదు జమచేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో స్వయం సహాయక సంఘాలు13 శాతం ఎన్ పి ఎ లో ఉండేవని ప్రస్తుతం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ఆదరణతో ఎన్ పి ఏ లో ఉన్న సంఘాల శాతాన్ని 100శాతం తగ్గించుకోవడం జరిగిందని తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో స్వయం సహాయక సంఘాలు స్వయం ఉపాధి చేసుకునేలా ప్రోత్సహించి వారికి అన్ని విధాల అండగా ఉండటం జరిగిందని తెలిపారు. మహిళల స్వయం ఉపాధి కోసం బహుళ జాతి సంస్థ కంపెనీలతో ప్రభుత్వం అనుసంధానం చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా డిఆర్డిఏ పిడి రవికుమార్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. 2లో

## ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం జగనన్న లక్ష్యం

- ఎమ్మెల్యే కుందురు



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని సీతానాగులవరం గ్రామ పంచాయతీ లోని సచివాలయం ఆవరణలో సర్పంచ్ తాటికొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గామార్కాపురం 2లో

## వచ్చే ఎన్నికల్లో

# వైకాపా విజయం తధ్యం



- జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయం

- మంత్రి ఆదిమూలపు సురేష్

అగ్ని న్యూస్,పెద్దారవీడు:సూర్యుడు తూర్పున ఉదయించడం..పడమర అస్తమించడం అనేది ఎంత వాస్తవమో.. 2024 లో జరిగే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ..జగన్ ముఖ్యమంత్రి కావడం అంతే వాస్తవమని, ఇది తధ్యమని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి సురేష్ అన్నారు.ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అందరం మద్దతుగా నిలవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆది మూలపు సురేష్ అన్నారు.మండలం లోని కర్రొల గ్రామం లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి పాలన అందిస్తున్నందున మనమంతా సీఎం జగన్మోహన్ డ్డికి మద్దతు నిలిచి రానున్న ఎన్నికల్లో మరోసారి 2లో

## అక్రమకేసు పెట్టి ఒక్క ఆధారం కూడా చూపలేకపోయారు - ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: మండలంలోని అమానిగుడిపాడు గ్రామంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో మేము సైతం అంటూ వాదంపల్లి, అమానిగుడిపాడు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు తెలియజేసారు.కార్యక్రమంలో యర్రగొండపాలెంనియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, సీనియర్ నాయకులు మన్నే రవీంద్ర పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించారు.టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యతోనే ఒక్క ఆధారం కూడా లేకుండా అక్రమ కేసులు పెట్టి చంద్రబాబు నాయుడు ని జైలుకు పంపారని తెలిపారు. మచ్చలేని చంద్రబాబు కడిగిన ముత్యంలా ప్రజల ముందుకు వస్తారని తెలిపారు.కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## మహిళల సాధికారతే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

ప్రతి గ్రామంలో మహిళలు స్వయం ఉపాధి చేసుకుని మిగిలిన సభ్యులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ యూనిట్లను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధిచెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్, బ్యాంకు లింకేజ్ డి పి ఎం సుబ్బారావు, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచి రెడ్డి, జడ్పిటిసి నారు బాపన్ రెడ్డి, ఎంపీడీవో తోట చందన, మార్కాపురం ఏపిఎం పి రమేష్ బాబు, తర్లుపాడు ఎపిఎం డి పిచ్చయ్య, ఎల్ సి నాగభూషణం , సీసీలు , మనోకుమారి, స్వామి, స్త్రీనిధి మేనేజర్ సులోచన, అకౌంటెంట్ నాగమణి, వివో ఏలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# వైకాపా విజయం తథ్యం

ముఖ్యమంత్రిని చేయాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలే పెత్తనం చెలాయిం చాయని, కానీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లో పార్టీలకతీతంగా అర్హులందరికీ సం క్షేమ పథకాలు ఇంటికే వస్తున్నాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమానికి పెద్దపీట వేశారని,అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి, పేద బడుగు, బలహీన వార్గల కోసం సంక్షేమ ఫలా లను అందించేందుకు వలంటీర్ల వ్యవస్థను తెచ్చారని కొనియాడారు. సచివా లయ సిబ్బంది, వలంటీర్లు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలం దించాలని అన్నారు. ప్రభుత్వం పారదర్శ కంగా పథకాలను అందిస్తున్నందున అర్హులంతా సద్వినియోగం చేసుకొని అభి వృద్ధి చెందాలన్నారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తి రెడ్డి, మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణా రెడ్డి, జెడ్పీటీసీ ఏరువ చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, డీఎల్డీఓ సాయికుమార్, తహసీల్దార్ కృష్ణారెడ్డి,ఎంపిడిఓ రాజ్ కుమార్నాయక్,హౌసింగ్ ఏఈ శ్రావ్య,విద్యుత్ ఏఈ రమేష్,పంచాయతీ రాజ్ ఏఈ రవీంద్ర రెడ్డి, ఏపీఓ సాంబ శివయ్య,ఏపీఎం శ్రీనివాసులు,సర్పంచ్ ఉదియ నాగరాజు,వైసీపీ నాయకులు చిమట వెంగయ్య, చిమట వెంకట రామయ్య,సర్పంచ్ లు రమేష్,రమణ రెడ్డి, ఆదం,చిన్నోడు, వైసీపీ నాయకులు దుగ్గెంపుడి కొండా రెడ్డి,వల్లెల ఈశ్వర్ రెడ్డి,నరాల రామచంద్ర యాదవ్,చిమట వెంగయ్య కంచర్ల సుబ్బయ్య,ఆదినారాయణ యాదవ్,,సోషల్ మీడియా కన్వీనర్లు ఒద్దుల లక్ష్మి రెడ్డి, శౌంరి నాగార్జున

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## పెద్దారవీడు లో ఘనంగా నా మట్టి నాదేశం కార్యక్రమం




అగ్ని న్యూస్,పెద్దారవీడు: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంపీడీవో రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ నుండి సేకరించిన మట్టి బియ్యం కలశములన్ని కలిపి ఒక పెద్ద కలిశంలో ఏర్పాటుచేసి డప్పులతో కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జన్మనిచ్చిన నేల తల్లిని స్వచ్ఛంగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నా మట్టి నాదేశం కార్యక్రమం ఎంతో మహోన్నతమైందని,ఎందరో మహానీయుల త్యాగం ఫలితంగా స్వాతంత్ర్య భారతావని ఏర్పడిందని, ఆ త్యాగమూర్తులను గ్రామ,మండల స్థాయిల నుంచి స్మరించుకోవడమే ప్రధాన ఉద్దేశం అన్నారు.మండలం నుండి సేకరించినటువంటి మట్టికలశాలను జిల్లా కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు.తాహాశీల్దార్ వెంకటకృష్ణారెడ్డిమాట్లాడుతూ మన రాజధాని అయిన ఢిల్లీలో కొత్తగా నిర్మించిన పార్లమెంట్ ఆవరణలోగల ఉద్యానవనంలో సేకరించిన మట్టిని వేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు,సుబ్రహ్మణ్యం ఏపీఓ సాంబశివయ్య,సర్పంచులు జి.రమేష్, కే.సుబ్బయ్య,వై.చిన్నోడు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యం తో నా దేశం నా మట్టి




అగ్ని న్యూస్,మార్కాపురం: నా దేశం నామట్టి...కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యం తో విజయవంతం చేసుకోవాలని ఎంపీడీవో తోట చందన అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ సాయికుమార్ ,ఈవోపీఆర్డి రామ్మోహన్,ఏపీఓ జీవరత్నం, జడ్పిటిసి నారు బాపన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నారాయణరెడ్డి, రేవతి, కార్యాలయ సిబ్బంది మల్లికార్జున ,శారద, అబ్రహం,ఎన్ఆర్ఈజీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినిపై అధ్యాపకుడి అత్యాచారం



అగ్ని న్యూస్, మార్కాపురం: సభ్య సమాజం తలదించుకునే విధంగా విద్య బోధనలు బోధించాల్సిన అధ్యాపకుడు బాలికను పలుమార్లు అత్యాచారం చేసిన ఘటన మార్కాపురం లో చోటు చేసుకుంది. పలుమార్లు అత్యాచారం చేయడంతో విద్యార్థిని గర్భం దాల్చింది. పట్టణానికి చెందిన ఓ విద్యార్థి ప్రైవేట్ కళాశాలలో ఇంటర్లో చేరింది.యర్రగొండపాలెం మండలం పాలుట్లకు చెందిన వ్యక్తి అధ్యాపకునిగా పనిచేస్తున్నాడు.ఇంటి వద్ద దించుతానంటూ విద్యార్థినిని రోజు బైక్ పై తీసుకెళ్తూ, ఆమె అసభ్యకర చిత్రాలను ఫోన్లో తీశాడు.వాటితో బెదిరిస్తూ పలుమార్లు అత్యాచారానికి పాల్పడి గర్భవతిని చేశాడు.

## స్మశానం కోసం ఆందోళన



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణం లోని ఎస్సీల స్మశానవాటిక స్థలాన్ని సర్వే చేసేందుకు రెవిన్యూ అధికారులు బుధవారం యత్నించారు.దీనితో దళితులు, అధికారులతో వాగ్వాదానికి దిగారు. స్మశాన స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నించిన అధికార పార్టీ (వైకాపా) 9వ వార్డు కౌన్సిలర్ మొగల్ సిరాజ్ పై కేసు నమోదు చేయాలని సబ్ కలెక్టర్ సేతు మాధవన్ కు దళిత మహిళలు ఫిర్యాదు చేశారు.

## భవిష్యత్ తరాలు పచ్చదనాన్ని చూసేలా మొక్కలను నాటుదాం



అగ్ని న్యూస్,తర్లుపాడు:మండల కేంద్రం తర్లుపాడు లోని బస్టాండ్ సెంటర్లో కల అమరజీవి పొట్టి శ్రీరాములు పార్కులో తర్లపాడు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ ఆధ్వర్యంలో తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ బాబు సహాయ సహకారాలతో చెత్తా చెదారాలను, ట్యాంక్ ఆవరణలో గల కాలువలలో చెత్తా చెదారాలను తొలగించారు. అనంతరం పార్క్ ఆవరణ లోగల ఆంధ్ర రాష్ట్ర అవతరణ పితామహుడు శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి తొలుతగా పూలమాలను వేశారు. అనంతరం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సిబ్బంది మొక్కలను నాటారు. అలాగే 100 మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ చెట్లను నాటడం వల్లఅవి మన చుట్టూ ఉంటూ వాటి ఉనికిని కాపాడుకుంటూ మానవాలికి అన్ని విధాల మేలు చేస్తాయని, పరిసరాల శుద్ధి కోసం, వాతావరణ స్వచ్ఛత కోసం, అనేక జీవకోటి మనుగడకు అవసరమైన ప్రాణవాయువు కోసం మొక్కలను నాటాల్సిన ఆవశ్యకత అందరిపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో నెహ్రూ యూత్ అధ్యక్షులు పుల్లయ్య, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఏసీ బా, క్యాషియర్ అనూష,సిబ్బంది శ్రీనివాసులు,ప్రసాదు,నాగేశ్వరరావు,వనిత క్లబ్ సభ్యులు రత్తమ్మ ,సూర్య సువర్ణ, విద్యార్థులు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా మేరీ మాటీ మేరా దేశ్

అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, ఎంపీడీవో నరసింహులు అధ్యక్షతన మేరా మాటి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ అమృత కలశం ను తన శిరం పై మోసుకుంటూ భారత్ మాతా కీ జై అంటూ నినాధాలతో తర్లుపాడు గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కేతగుడిపి సర్పంచ్ పెద్ద మస్తాన్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మేరా మాటి మేరా దేశ్ కార్యక్రమంలో ప్ర ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అజాదీ కా అమృత్ మహోత్సవం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమృత కలశం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ప్రతి ఒక్కరు మట్టిని సేకరించాలని, స్వాతంత్రం కోసం పోరాడిన మహానేతల ఇండ్లకు వెళ్లి మట్టిని సేకరించాలనిఅన్నారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి భరత మాత ఓడిలో ఒరిగి వీర మరణం పొందిన మహనీయుల కోసం మేరా దేశ్ మేరా మాటి కార్యక్రమం కు శ్రీకారం చుట్టడం దేశ ప్రజలుగర్వించదగ్గ విషయం అని అన్నారు. అక్టోబర్ 31 ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా సర్దార్వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా యొక్క కార్యక్రమం ముగుస్తుందని అన్నారు. దేశం నలుమూలల నుండి సేకరించిన మట్టి కలశాలను ప్రధానమంత్రి మోడీ ఢిల్లీలో కర్తవ్య పథ్ లోస్వీకరిస్తారన్నారు. ఢిల్లీ కి తర్లుపాడు మండలం తరపున కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ ఈ యొక్క కలశం ను అందజేస్తారని అన్నారు.దేశం నలుమూలల నుండి స్వీకరించిన కలశ మట్టితో అమర వీరుల స్మరక స్తూపాన్ని నిర్మిస్తారనిఅన్నారు. ఈ కార్యక్రమం లో ఈఓఆర్డీ అమరేశ్వర రావు,మీర్జాపేట సర్పంచ్ దర్బాసుల మీరయ్య, గొల్లపల్లి సర్పంచ్ రామిరెడ్డి, జగన్నాధపురం సర్పంచ్ వెంకటరెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ శిక్షణకు ! I.T.I లో చేరండి! ఉద్యోగం లేదా ఉపాధిపొందండి!! స్థాపితం : 1982
భారత ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ
శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర I.T.I
S.V. కాలనీ. నంద్యాలరోడ్డు. గిద్దలూరు.
మా I.T.I నందుగల ట్రేడులు
డీజిల్ మెకానిక్ 1 సం॥, ఎలక్ట్రీషియన్ 2 సం॥, ఫిట్టర్ 2 సం॥లు, డ్రాఫ్ట్స్‌మాన్ సివిల్ 2 సం॥లు
అర్హత : 10వ తరగతిపాస్ / ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి పాస్



శ్రీ వెంకటేశ్వర
ఐ.టి.ఐ. కాలేజి
వుడ్ కాంప్లెక్స్, వెంకటేశ్వర కాలనీ, గుంటూరు బైపాస్ రోడ్, ఒంగోలు
సెల్: 9866411081 , 807435806
శ్రీ మద్దికట్ల రంగన్న ఫౌండర్ ఛైర్మన్ గిద్దలూరు



శ్రీ మద్దికట్ల దివాకర్ కరస్పాండెంట్ & ప్రిన్సిపాల్ గిద్దలూరు

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పూరిల్లు దగ్ధం...మూడు లక్షల ఆస్తి నష్టం



అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలంలోని బి.చెర్లోపల్లె గ్రామానికి చెందిన గ్రామ తలారి కట్ట వెంకట సుబ్బయ్యఉదయం ఇంటికి తాళం వేసి పొలం పనులపై వెళ్లారు. ఈ క్రమంలోనే ఇంటి నుంచి పొగలు రావడం గమనించిన చుట్టు పక్కల వారు వెంకటసుబ్బయ్య కు సమాచారం అందించారు.నీళ్లతో మంటలను ఆర్పడానికి ప్రయత్నించినా కానీ అప్పటికే నష్టం జరిగిపోయింది.ఇంట్లోని బట్టలు,బియ్యం, విలువైన సామగ్రి పూర్తిగా కాలిబూడిదైంది.ఈ ప్రమాదంలో సూమారు రూ.3 లక్షలవరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పివేసింది. విషయంతెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు..

## బాబు అక్రమ అరెస్టు పై ఇంటింటి ప్రచారం



అగ్ని న్యూస్, మార్కాపురం: బాబుతో నేను ఇంటింటికి ప్రచారం కార్యక్రమం బుధవారం పట్టణంలోని రెండో వార్డు, మండలంలోని పెద్దయాచవరం గ్రామం లో నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, మాజీ ఏఎంసి చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల రెడ్డి, పట్టణ అధ్యక్షులు మౌలాలి,దూదేకుల మస్తానయ్య, పిన్నిక మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబు పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్ష కట్టి అరెస్టు చేశారు అని ప్రజలకు వివరించారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511




## పర్యావరణ పరిరక్షణ బోధకునిగా నాగ జగన్నాథ్

అగ్ని న్యూస్, మార్కాపురం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తంగిరాల నాగ జగన్నాథ్ కు ప్రభుత్వము నుండి అరుదైన గౌరవం దక్కింది. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉత్తమ అవార్డు పొంది పదవి విరమణ చేసిన వారి సేవలను వినియోగించు కునేందుకు నడుం బిగించింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి చెందిన జాతీయ ఉత్తమ అవార్డులు సాధించుకున్న 40 మంది ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర సమగ్ర శిక్షణ కార్యాలయం నుంచి అధికారికంగా ఉత్తర్వులు అందాయి.రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు,అదే సందర్భంలో పర్యావరణాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ... అనే అంశంపై వీరు విద్యార్థులకు దిశా నిర్దేశం చేయనున్నారు. అంతేకాకుండా విద్యతోపాటు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీతలు కృషి చేయనున్నారు. అలాగే వీరు జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో జరిగే వివిధ విద్యా సమీక్ష సమావేశాలకు సైతం హాజరై తమ విలువైన సలహాలను, సూచనలను అందజేయాల్సి ఉంది. పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు బోధించేందుకు రాష్ట్ర సమగ్ర శిక్షణ ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాస్ నుండి అధికారికంగా ఉత్తర్వులు రావడం ఆనందంగా ఉందని జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత తంగిరాల నాగ జగన్నాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## దివ్యాంగులకు టిఎల్ఎం కిట్లు పంపిణీ




అగ్ని న్యూస్,కంభం: స్థానిక బోర్డ్ స్కూల్లోని భవిత కేంద్రంలో బుధవారం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు బోధనాపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి-2 కె.శర్వాణి మాట్లాడుతూమానసిక పరిపక్వత లేని విద్యార్థులకు బోధనోపకరణాల కిట్లు ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. దివ్యాంగులైన చిన్నారులకు భావోద్వేగాలు అధికంగా ఉంటాయనీ,సమాజం తదనుగుణంగా ప్రతిస్పందించి ఆసరాగా నిలవాలని అన్నారు.దివ్యాంగ చిన్నారులను తీర్చిదిద్దడంలో ప్రత్యేక ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. దివ్యాంగులైన చిన్నారులు దైవంతో సమానమంటూ చిన్నారులందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం కేంద్రంలో నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును పరిశీలించి డాక్టర్ సంధ్యారాణి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శర్వాణిని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ నూర్జహాన్,బోర్డ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వరికుంట్ల.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు జి.శ్రీనివాసులు,రంగస్వామి,డాక్టర్ సంధ్యారాణి, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్ర పై విజయసాయి రెడ్డితో చర్చలు



అగ్ని న్యూస్, ఒంగోలు:త్వరలో చేపట్టనున్న బస్సు యాత్ర గురించి చర్చించడం కోసం జిల్లాకో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి తో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి బుధవారం సమావేశం అయ్యారు.వల్లూరు లో బైపాస్ రోడ్ వద్దనున్న ఢిల్లీ హైవే రెస్టారెంట్లో సమావేశం అయ్యూ. ఇటీవలే ఒంగోలులో విజయసాయిరెడ్డి ప్రకాశం జిల్లా నేతలతో,ఎమ్మెల్యేలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అనుకూలపవనాలు ఉన్నాయని, ప్రతిఒక్కరూ పార్టీ విజయం కోసం కృషి చేయాలని విజయ్ సాయి రెడ్డితెలిపినట్లు తెలియ వచ్చింది. రాబోయే రోజుల్లో బస్సు యాత్ర గురించి కూడా నాయకులతో చర్చించినట్లు తెలిసింది.

## డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టిన టీడీపీ



అగ్ని న్యూస్, పొదిలి: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్ కు నిరసనగా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు చేపట్టారు. సీనియర్ నాయకులు గునుపూడి భాస్కర్ నేతృత్వంలో పొదిలిలోని పొదిలమ్మ దేవస్థానం నుండి బెస్తపాలెం వరకు చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు.నలభై సంవత్సరాలు విలువలతో కూడిన రాజకీయాలకు పెట్టిందే పేరు చంద్రబాబు అని, డోర్ టు డోర్ కార్యక్రమం లో జగన్ మోహన్ రెడ్డి అక్రమాలను వివరిస్తూ ముందుకు సాగారు.అక్రమంగా కేసులో ఇరికించి చంద్రబాబును ఇబ్బంది పెడుతున్నఈ ప్రభుత్వం త్వరలో పతనం అవుతుందని జోస్యం చెప్పారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు అభిమానులు, మహిళ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం జగనన్న లక్ష్యం

### - ఎమ్మెల్యే కుందురు

ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి విచ్చేసారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులకు, గర్భిణీలకు, పిల్లలకు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలు,చికిత్స పూర్తిగా ఉచితమని తెలిపారు.ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ మొదట ఇంటింటికి వెళ్లి వైద్యసిబ్బంది ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహి స్తారని, తరువాత క్యాంపు కూడా ఏర్పాటు చేస్తారన్నారు. నియోజకవర్గ ప్రజలు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య వంతులుగా ఉండాలని కోరారు.అనంతరం పరీక్షలు నిర్వహించను వచ్చిన డాక్టర్సింధూజ, డాక్టర్ తిరుపతి రెడ్డి, డాక్టర్ హరీష్, డాక్టర్ సంగీత,డాక్టర్ ఉమామహేశ్వరీ లను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు పూలమాలతో శాలువాలతో సత్కరించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పోషకాహారా స్టాల్స్ ని సందర్శించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, ఎంపీడీఓ నరసింహులు,ఏపిఎం పిచ్చయ్య, మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు దూదేకుల పెద్ద మస్తాన్, ఎంపీటీసీ రేగుల అంకమ్మ, వైసిపీ నాయకులు సూరెడ్డి సుబ్బారెడ్డి, ఎక్కంటి రామిరెడ్డి, దర్బాసుల మీరయ్య, వైస్ సర్పంచ్ పెద్ద సత్యనారాయణ రెడ్డి, అంగన్వాడీ సూపర్ వైజర్ కృష్ణ వేణి సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీని రాష్ట్రం నుండి తరిమికొట్టండి - మాజీ ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: బాబుతో నేను ఇంటింటికి ప్రచారం కార్యక్రమం బుధవారం కొనకనమిట్ల మండలంలోని మంగాపురం గ్రామం లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి విచ్చేసి ప్రజా వేదిక నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేయుచూ బాబు అక్రమ అరెస్టు గురించి వివరిస్తూ వారి నుండి 9261292612 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారు.ఈ కార్యక్రమం లో కొనకనమిట్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోరబోయిన బాబురావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో మంగాపురం గ్రామ తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy